





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

గురువారం 11సెప్టెంబర్ 2025


## అధికారుల అండదండలతో

# అక్రమ ఇసుక ఫిల్టర్లు



### ఆ ఇసుక వాడితే ఇండ్లు నేలమట్టం.. గ్రామస్తుల ఆవేదన..

**కంది మేజర్ న్యూస్..**

సంగారెడ్డి జిల్లా కంది మండలం బ్యా తోల్ గ్రామంలో అక్రమ ఇసుక ఫిల్టర్ తయారీ యజమానులు అధికారం మీద అవినీతిపరుల నాడిపై నడుస్తున్నారు. స్వయంగా అధికారులకు మామూ లుగా కొంత మొత్తాన్ని



చెల్లించి, సమస్య లేమీ లేకుండా తమ అక్రమ వ్యాపారం నడుపు తున్నారని పేర్కొం టున్నారు. ఇక ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ తీసుకున్న "కృత్రిమ ఇసుక నిర్వహించ వద్దని " స్పష్టమైన ఆదేశాలను కాపాడకుండా, కింది స్థాయి అధికారులు మాత్రం ఊచ కోలుగా వ్యవహరి స్తున్నారు. గ్రామస్తులు సదా పట్టుబడే భయంతో, లైవ్ ఫోటోలు, వీడి యోలు రూపంలో అక్రమ కార్యకలా పాలను అధికారులకు పంపినా, పట్టించుకోవడం లేదు. తనిఖీకి వచ్చిన సమయంలో కూడా అద్భుత మంత్రంగా జరిమానాలు విధించి, వెంటనే

మిగతా 2 లో..

## 108 అంబులెన్స్ ఎక్కడ?

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**




మండలంలోని అత్యవసర సేవల కోసం వినియోగించుకునే 108 అంబులెన్స్

మిగతా 2 లో..

## తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఆస్పత్రి లో ఉన్న మందుల గదికి వెళ్లి నిల్వ ఉన్న వివిధ రకాల మందులను పరిశీలించారు. ఎన్ని నెలలకు మందుల సరఫరా జరుగుతుందని మెడికల్ ఆఫీసర్ ను అడిగి



మిగతా 2 లో..

## నిబంధనలకు విరుద్ధంగా

# వెంచర్ల నిర్మాణాలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామ రెవెన్యూ శివారులో దాదాపు 200 ఎకరాల భూమిలో అనుమతులు లేకుండా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లు ఏర్పాటయ్యాయి. నిర్వాహకులు చుట్టూ ప్రహరీలు నిర్మించి, రైతుల రాకపోకలకు అడ్డంకులు కల్పిస్తున్నారు. హెల్మెట్, సహస్ర వెంచర్లు వంటి ప్రాజెక్టులు నక్షబాటను





మిగతా 2 లో..

## సారు మా హాస్టల్

# పరిస్థితి ఇలా

### గతంలో జిల్లా కలెక్టర్ సందర్శించిన ఫలితం లేకుండా పోయింది ఎప్పుడు కూలిపోతుందో అని విద్యార్థులు భయాందలనలో

**టేక్మాల్ సూర్యా మేజర్**

తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా హాస్టల్స్ పై ప్రత్యేక శ్రద్ధతో అన్ని వసతులతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు వేడుకల్లో మాట్లాడారు కానీ టేక్మాల్ మండల కేంద్రంలో.



మిగతా 2 లో..

# నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ల నిర్మాణాలు



(మొదటి పేజీ తరువాయి..)

ఆక్రమించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రైతులు పలుమార్లు గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు చేయడం, పత్రికల్లో కథనాలు వెలువడినా ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదు. తాజాగా మరికొన్ని వెంచర్లు కూడా చుట్టూ ప్రహరీ గోడలు వేసి అక్రమ నిర్మాణాలు పెంచుతున్నాయి. జిల్లా, మండల అధికారులకు రాతపూర్వక ఫిర్యాదులు చేసినా అమలులో మాత్రం ఎటువంటి చర్యలు కనబడటం లేదు.ఇదే విధంగా గంగారం రెవెన్యూ శివారులో సుమారు 32 ఎకరాల భూమిలో అర్బన్ గ్రో వెంచర్ ఏర్పాటయ్యింది. సర్వే నంబర్లు 164, 165, 166లో ఏర్పాటు చేసిన ఈ వెంచర్ చుట్టూ కూడా ప్రహరీ గోడలు నిర్మించారు. నిబంధనల ప్రకారం 33 అడుగుల రోడ్లు వేయాల్సింది పోయి 30 అడుగులకే పరిమితం చేశారు. రైతుల రాకపోకలకు గేట్లు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఇబ్బందులు సృష్టిస్తున్నారు.

గతేడాది డి.ఎల్.పి.ఓ స్వయంగా వెంచర్‌ను తనిఖీ చేసి, రైతులకు ఇబ్బంది కలగకుండా రోడ్లను క్లియర్ చేయాలని, రోడ్ల వెడల్పులు నిబంధనలకు అనుగుణంగా సవరించాలని ఆదేశించినా ఇప్పటి వరకు ఒక్క పనిని కూడా పూర్తి చేయలేదు. పంచాయతీ, డి టి సి పి అధికారులకు ఫిర్యాదులు చేశాం. పత్రికల్లో కథనాలు వచ్చినా, ఎలాంటి పరిష్కారం లేకుండా అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి" అని రైతులు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సారు మా హాస్టల్ పరిస్థితి ఇలా



(మొదటి పేజీ తరువాయి..)

ఉంది వర్షం పడితే చాలు గదుల్లోకి నీరు చేరుతుంది పై కప్పు నుండి నీరు చేరుతుంది పిల్లలు పడుకోవాలి అంటే పక్కనే ఉన్న వంటగది పక్కన ఉన్న గదిలో వచ్చి పడుకునే పరిస్థితి. సుమారు ఒక్కరోజు వర్షం పడితే వారం రోజుల వరకు ఆ గదిలోకి వెళ్లే పరిస్థితి లేదు సుమారు హాస్టల్లో 150 పైగా విద్యార్థులు ఉన్నారు విద్యార్థులు వర్షం పడిన రోజున చాలా ఇబ్బందులు పడుతున్నారు ఉన్నత అధికారులకు దృష్టికి వెళ్లిన ఏం ఫలితం లేకుండా పోయింది సుమారు ఆ బిల్డింగ్ ప్రారంభమై 40 నుంచి4 5సంవత్సరాలు అవుతుం డొచ్చని ఇప్పుడు బిల్డింగ్ పరిస్థితి ఎప్పుడు కూలిపోతుందో తెలియదు కానీ హాస్టల్లో ఉన్న వార్డెన్ ఎప్పుడు వస్తాడో తెలియదు ఎప్పుడు నాకు ఇన్చార్జి వేరే హాస్టల్ ఉన్నాయని పిల్లలను వాచ్మెన్ కి చూసుకోవాలని చెప్పి వెళ్తూ ఉంటారు అందోల్ నియోజకవర్గం మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ తొందరగా స్పందించి మా హాస్టల్ పరిస్థితిని బాగు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు గతంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించిన ఫలితం లేకుండా పోయింది రోజురోజుకు బిల్డింగ్ పరిస్థితి కుప్పకూలే అవకాశం ఉందని విద్యార్థులు భయాందోళనలో ఉన్నారు అధికారులు త్వరగా స్పందించి మా హాస్టల్ భవనాన్ని బాగు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు

# ఫోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలుశిక్ష, పది వేలు జరిమానా

## తీర్పునిచ్చిన స్పెషల్ ఫోక్సోకోర్టు జడ్జి కే.జయంతి

**జిన్నారం మేజర్ న్యూస్:** మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు పదివేల జరిమానా విధిస్తూ స్పెషల్ ఫోక్సో కోర్టు జడ్జి కె. జయంతి బుధవారం తీర్పునిచ్చారు. కేసుకు సంబంధించిన వివరాలను బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి వెల్లడించారు. బొల్లారం లక్ష్మీ నగర్ కాలనీలో భూస్వామి కృష్ణారావు ఇంట్లో నివాసం ఉంటున్న జార?ండ్ రాష్ట్రానికి చెందిన ఫిర్యాదు దారుడు కూతురు 6 సంవత్సరాలు. 2019లో భూస్వామి కృష్ణారావు కొడుకు దుర్గాప్రసాద్ ఇంటి బిల్డింగ్ పైకి తీసుకెళ్లి అత్యాచారానికి ప్రయత్నించాడని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బొల్లారం పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేశారు. అప్పటి ఎస్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి, ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేయగా అప్పటి రిటైర్డ్ డిఎస్పి రాజేశ్వరరావు పూర్తి సాక్షాదారాలతో నిందితుని కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలు విన్న స్పెషల్ ఫోక్సోకోర్టు జడ్జి కే.జయంతి నిందితుడిని 20 సంవత్సరాల కట్టిన కారాగార శిక్ష పదివేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. నిందితుడికి శిక్ష పడేలా చేసిన స్పెషల్ పీపీ బి. సుర్ రెడ్డి, ఎస్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి , ఇన్వెస్టిగేషన్ అధికారి రిటైర్డ్ డీఎస్పీ రాజేశ్వరరావు, ప్రస్తుత ఎస్ హెచ్ ఓ ఎం. రవీందర్ రెడ్డి పోలీస్ స్టేషన్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ అశోక్ స్పెషల్ ఫోక్సో కోర్ట్ లిసనింగ్ అధికారి బి. శంకర్ జిల్లా లైసనింగ్ అధికారి కె. సత్యనారాయణ, ఎస్ఐ లను ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు.

# అధికారుల అండదండలతో అక్రమ ఇసుక ఫిల్టర్లు

(మొదటి పేజీ తరువాయి..)

వ్యాపారంపై లైవ్ పట్టు పడిన ఫోటోలు, వీడియోలు ఇంకా ఉన్నప్పటికీప్రభుత్వం స్పందించక పోవడం గ్రామ ప్రజలను తీవ్రంగా నిరాశపరిచింది. అక్రమ ఫిల్టర్ వలన పర్యావరణ కాలుష్యం పెరుగుతున్నది మాత్రమే కాక ఇసుక నాణ్యత తక్కువగా ఉండటంతో నిర్మాణ రంగానికి పెద్ద ప్రమాదం అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# 108 అంబులెన్స్ ఎక్కడ?

(మొదటి పేజీ తరువాయి..)

కరువైంది.మండల కేంద్రంలో అందుబాటులో లేకపోవడంతో ఆపద వస్తే సేవల కోసం ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జూలై 30 న కుకునూరుపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మిక తనిఖీల్లో భాగంగా కుకునూరుపల్లి గ్రామస్తులు 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కలలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ స్పందించి అక్టోబర్ 5 న కుకునూరుపల్లికి 108 అంబులెన్స్ కేటాయించడంతో మండల ప్రజలకు సంతోషం వ్యక్తం చేశారు. పది రోజులు నిరంతరాయంగా సేవలను అందించారు.అంతలోనే ఏమైందో కుకునూరుపల్లి మండలానికి కేటాయింపు చేసిన 108 అంబులెన్స్ ఆగస్టు 15న నిర్వాహకులు వెనక్కి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాదర్ చేసిన 108 నిర్వాహకులు,కుకునూరుపల్లి కి అంబులెన్స్ కేటాయించాలని 108 నిర్వాహకులకు గ్రామస్తుల విజ్ఞప్తి.

# తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ



(మొదటి పేజీ తరువాయి..)

తెలుసుకున్నారు. పక్కనే ఉన్న టీకాల గదిలోకి వెళ్ళి ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన పలు వ్యాక్సిన్లను పరిశీలించారు. . అనంతరం ఆస్పత్రిలోని క్యాబోరేటరీ, ఇంజెక్షన్/ డ్రెస్సింగ్ రూమ్, ప్రసూతి గది, ఇన్ పేషెంట్ గదులను పరిశీలించారు. ఆస్పత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతాయని, గత నెలలో ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు. ఇన్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులకు సంబంధించిన ఆరోగ్య వివరాల పరిశీలించారు. ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగింప చేసి పరిశుభ్రంగారోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అమర్ సింగ్ , వైద్యులు తదితరులు పాల్గొన్నారు,



## ఎంపీటీసీ, జెడ్పీటీసీ (కడపటి) ఓటరు జాబితా విడుదల.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండల కేంద్రం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ,ఎన్నికలకు సంబంధించిన కడపటి ఓటరు జాబితా విడుదల చేసినట్లు ఎంపీడీవో అంజయ్య తెలిపినారు .అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులతో చర్చించిన తర్వాత, మార్పులు, చేర్పులు ,సవరణ చేసి, తుది జాబితా విడుదల చేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజయ్య, ఎంపిఓ కాజా నసిరుద్దీన్ ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణారెడ్డిపేట పశు వైద్యశాలకు నూతనంగా విచ్చేసిన పశు వైద్యశాల డాక్టర్ సత్యనారాయణ ను వివిధ గ్రామాల రైతులు కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పశు వైద్యశాల వెటర్నరీ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ నా వంతు బాధ్యతగా మండలంలోని అన్ని గ్రామాల రైతులకు సంబంధించిన సమస్యలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పని చేస్తానని ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రైతులు పి బాల గౌడ్,వెంకటేష్ నరసింహులు,రాజు,జితేందర్, రాజు యాదవ్,వెంకటేష్, నరేష్ యాదవ్,వివిధ గ్రామాల రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ జీవితం ఆదర్శం: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు సాధించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. ఐలమ్మ 40వ వర్దంతి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పూల మాల వేసి నివాళర్పించారు... తొలి భూ పోరాటానికి సామాజిక న్యాయానికి నాంది పలికిన ధైర్యశాలి, వీరనారి చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఎన్నో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న ఐలమ్మ వీరత్వాన్ని ప్రతి ఒకరూ ఉద్యమ స్ఫూర్తిగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలన్నారు...



## సంగారెడ్డి జిల్లాలో గోర్ సేన ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో తెల్లా వెంకట్రావు, సోయం బాబురావులు పిటిషన్లు దాఖలు చేయడాన్ని గోర్ సేన తీవ్రంగా ఖండించింది. దేశంలో 18 కోట్లకు పైగా బంజారాలు గిరిజన జాతికి చెందినవారని, వారిని 1976లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో చేర్చిందని, ఇప్పుడు దానిని వ్యతిరేకించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని గోర్ సేన నాయకులు పేర్కొన్నారు. కేవలం రాజకీయ లాభాల కోసమే అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉన్న ఆదివాసి లంబాడీల మధ్య చిచ్చులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, గతంలో లంబాడీల ఓట్లతోనే గెలిచానని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు వారినే మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర రాజకీయాల్లో లంబాడీల ఓట్లు కీలకమని భావించి వారిని విచ్ఛిన్నం చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించిన గోర్ సేన, కాంగ్రెస్ పార్టీ తక్షణమే తెల్లా వెంకట్రావు మరియు సోయం బాబురావులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. ఈ ర్యాలీలో గోర్ సేన ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ రాథోడ్, సంగారెడ్డి గోర్ సేన అధ్యక్షులు బానోత్ రాజు నాయక్, నారాయణ్ రాథోడ్, శంకర్ నాయక్, జైపాల్ నాయక్, పరిలాల్ నాయక్ పాల్గొనగా, పెద్ద ఎత్తున విద్యార్థులు, మహిళలు, యువత, సమాజ పెద్దలు హాజరై ఐక్యతను ప్రదర్శించారు.

## నూతన రిజర్వాయర్లతో ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు

### హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి..



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నూతన రిజర్వాయర్లు నిర్మించడంతోపాటు.. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన జలాలు అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము శ్రీకృష్ణ బృందావన్ కాలనీలో 11 కోట్ల 32 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 2 మిలియన్ లీటర్ల %+లూ=% రిజర్వాయర్ పైపులైన్ వ్యవస్థను బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుమారు 300కు పైగా కాలనీలతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్యకు ఇబ్బందులు తలెత్తకుండా ఐదు రిజర్వాయర్లు నిర్మించామని తెలిపారు. నూతన కాలనీలలో సైతం మంచినీటి పైపులైన్లు వేయడంతో పాటు ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. నీటి కొరతకు ప్రత్యేకగా నిలిచి అమీన్పూర్ మున్సిపాలిటీలో నేడు ప్రతి ఇంటికి మంచినీరు అందించిన ఘనత తమకే దక్కుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పూర్తి సహాయ సహకారాలతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సుబ్బారాయుడు, డీజీఎం చంద్రశేఖర్, ఏఈ పూర్ణేశ్వరి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్ ఆర్ ఆర్ రోడ్డుకు మా భూములు ఇవ్వం"

## - హెచ్ఎండిఏ కార్యాలయం వద్ద రైతుల వినతి పత్రం

కొండాపూర్ మేజర్ న్యూస్ కొండాపూర్ మండలంలోని శివన్న గూడెం, గంగారం, మారేపల్లి, గో టీల గుట్ట తండా గ్రామాలు . మోమిన్‌పేట్ మండలంలోని టేకులపల్లి, దేవరాపల్లి, చక్రంపల్లి గ్రామాల రైతులు బుధవారం భారీ సంఖ్యలో అమీర్‌పేటలోని హెచ్ఎండిఏ కార్యాలయానికి తరలి వెళ్లారు. ప్లానింగ్ చీఫ్ అధికారి రవీందర్ రెడ్డిని కలిసి తమ భూములను రక్షించాలని వినతిపత్రం సమర్పించారు.రెండు పంటల భూములపై రోడ్డు రైతులు మాట్లాడుతూ రెండు పంటలు పండించే బంగారం లాంటి భూములను ఆర్ ఆర్ ఆర్ పేరుతో ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు."మేము ఈ భూముల్లోనే మా కుటుంబాలను పోషించుకుంటున్నాం. ఈ భూములు పోతే జీవనాధారం లేకుండా పోతుంది" అని రైతులు గుండె చప్పుళ్లతో వివరించారు. రోడ్డు నిర్మాణం కోసం మా బతుకులను రోడ్డుపాలు చేయొద్దని తెలిపారు "భూమికి భూమి ఇవ్వాలి" డిమాండ్ గిరిజన సంక్షేమ సంఘం జిల్లా యువజన నాయకుడు వినోద్ నాయక్ మాట్లాడుతూ:భూమిని తప్పనిసరిగా తీసుకోవాల్సి వస్తే భూమికి భూమి కేటాయించాలి బహిరంగ మార్కెట్లో కోట్ల విలువ చేసే భూమికి ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం సరిపోదు రైతుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంచర్లను వదిలి పేదల భూములపై లక్ష్యం? రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "కొండాపూర్ మండలంలో వందల ఎకరాల్లో వెంచర్లు ఏర్పడ్డాయి. ఏ ఒక్క వెంచర్ భూమిలోంచి రోడ్డు వెళ్లడం లేదు. కేవలం పేద రైతుల భూములను మాత్రమే లక్ష్యంగా చేసుకొని అలైన్మెంట్ వేసారు" అని ఆరోపించారు.వెంటనే అలైన్మెంట్ మార్చి పంటలు పండించే భూములను రక్షించాలని రైతులు విజ్ఞప్తి చేశారు.




# రిజర్వాయర్ పంప్ హౌస్ ప్రారంభించిన ఎమ్మెల్యే



రామచంద్రపురం మేజర్ న్యూస్ పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో 33 కోట్ల 13 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన రెండు మిలియన్ లీటర్ల ELSR, 4 మిలియన్ లీటర్ల GLSR రిజర్వాయర్లు, పంపు హౌస్, పైపులైన్ వ్యవస్థను ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జలమండలి అధికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.



# సృజనాత్మకత దృశ్యరూపం

## - జిల్లాస్థాయిలో మేళలో ఉపాధ్యాయులు

కొండాపూర్ మేజర్ న్యూస్ జిల్లాస్థాయి బోధన-అభ్యసన సామాగ్రి మేళా 2025-26 విద్యా సంవత్సరానికి సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో స్థానిక రావు స్కూల్, సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్. వెంకటేశ్వర్లు , ఎంఈవోలు దశరథ్ నర్సింలు విద్యాసాగర్ , జోగప్ప , సీఎమ్ఓ వెంకటేశం పాల్గొన్నారు.ఈ మేళాలో జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు రూపొందించిన మొత్తం 208 బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శించబడ్డాయి. ఇందులో తెలుగు సబ్జెక్ట్ నుంచి 51, గణితం నుంచి 66, ఇంగ్లీష్ నుంచి 49, ఎన్విరాన్మెంట్ సైన్స్ నుంచి 42 లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రదర్శనలో అత్యుత్తమమైన వాటిని ఎంపిక చేయడానికి న్యాయనిర్ణేతలుగా జయసుధ భాస్కర్ , సంగప్ప , శ్రీనివాసరావు నర్సింలు సుజాత విజయకుమార్ జ్యోతి వ్యవహరించారు. ఉపాధ్యాయుల సృజనాత్మకత, బోధనా పద్ధతుల వినూత్నతను సమీక్షించి ప్రశంసించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రతిభను అభినందిస్తూ, విద్యార్థుల అభ్యసనాన్ని మెరుగుపరచడానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఉపాధ్యాయులకు కొత్త ఆలోచనల పట్ల ప్రేరణనిచ్చి, విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో తోడ్పడతాయని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ఏఎంఓ బాలయ్య నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, ప్రధానోపాధ్యాయులు, రావు స్కూల్ ప్రిన్సిపాల్ నిఖిల్ రావు. సిబ్బంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, మాజీ ఎంపీపీ పడకంటి వెంకటేశం గుప్తా విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ



జిన్నారం మేజర్ న్యూస్: జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు దివంగత నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల విట్టల్ రెడ్డి, జిన్నారం మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు పడకంటి వెంకటేశం గుప్తా విగ్రహాల ఏర్పాటుకు గ్రామస్తులు బుధవారం భూమి పూజ చేశారు. ఈ మేరకు జిన్నారం మండల అభివృద్ధిలో దివంగత నేతలు విట్టల్ రెడ్డి , పడకంటి వెంకటేశం గుప్తాలు చేసిన సేవలను స్మరిస్తూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గ్రామస్తులు ఏకాభిప్రాయంతో తీర్మానించి విగ్రహాలు ఏర్పాటు చేయడం పట్ల మున్సిపల్ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు , యువకులు , పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి దినోత్సవం



జిన్నారం మేజర్ న్యూస్: జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని ఊట్ల గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి దినోత్సవాన్ని బుధవారం రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి గ్రామ రజక సంఘం అధ్యక్షుడు మల్లేష్ ఆధ్వర్యంలో మాజీ వైస్ ఎంపీపీ గంగూ రమేష్, మాజీ సర్పంచ్ శివరాజ్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటంలో వీర వనితగా చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని వారు కొనియాడారు. చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శ దాయకమన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్, బిక్షపతి , సీతయ్య , సాయి , సత్తయ్య , కృష్ణ , శిను , పాల్గొన్నారు.

# జోగిపేటలో ఫోటో ఎక్స్ పో పోస్టర్ విడుదల



అందోల్ మేజర్ న్యూస్: 19న హైదరాబాదులోని నార్సింగి ప్రాంతంలో జరిగే ఫోటో ఎక్స్పో కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను జోగిపేటలో బుధవారం అందోల్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఉలువల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 19 న నార్సింగ్ లో జరిగే ఫోటో ఎక్స్పో లో ప్రతి ఒక్క ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్ కాలంలో ఫోటో కెమెరాల అప్డేట్ వర్షన్, ఫోటో కెమెరాలకు సంబంధించిన ఎక్విప్మెంట్, ఆల్బమ్స్ ప్రింటింగ్ గురించి అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రఫీ సంక్షేమ సెక్రటరీ సంతోష్, కోశాధికారి కన్నా, ఉపాధ్యక్షులు అజీజ్, ఆర్. రఘు, సహాయ కార్యదర్శి మోషే, మీడియా ఇన్చార్జ్ ప్రవీణ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు తప్పని యూరియా కష్టాలు?
### - పోలీసుల మధ్యలో యూరియా పంపిణీ



**తూప్రాన్ మేజర్ న్యూస్** తూప్రాన్ పట్టణంలోని బుధవారం తూప్రాన్ రైతు వేదిక వద్ద టోకన్ల కోసం బార్లు తీరిన రైతులు. యూరియా కష్టాలు అంటూ అధికారపై రైతులు విమర్శలు చేస్తున్నారు, యూరియా బస్తాల లు రైతు సరైన సమయానికి ఇచ్చినట్టయితే రైతులు ఇంత ఇబ్బంది పడే పరిస్థితి ఇచ్చేది కాదు ఒకవైపు భారీ వర్షాలు వైపు తప్పని యూరియా కష్టాలు రైతులకు భయపడి పోలీసుల మధ్యలో టోకెన్లు పంపిణీ, రెడ్డి ఫర్టిలైజర్ దగ్గర క్యూ లైన్ లో ఒక పాసుబుక్కు ఒక్క బస్తా మాత్రమే ఇవ్వడం గమనార్ధం, అధికారులు మాత్రం యూరియా చాలా ఉన్నది రైతులు అధర్య పడొద్దు అంటూ పత్రికలలో వార్తలు వస్తున్నాయి కానీ రైతులు కష్టాలు ఎప్పుడు తీరుతాయో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది కొంతమంది అధికారులు యూరియాను బంధువుల కోసం నిలువ చేసినట్లు చెప్పడంతో రైతులు యూరియా తినే వస్తువా వచ్చే యాసంగి పంటకు కోసం నిలువ చేస్తున్నట్లు చెప్పడం విదురంగా ఉందని రైతులుఆరోపిస్తున్నారు,

## ఆడ కూతుళ్ళకు పెళ్లి కానుక కళ్యాణ లక్ష్మి
### - ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



**పాపన్నపేట మేజర్ న్యూస్:** బీద ఆడ కూతుళ్లకు కళ్యాణ లక్ష్మి పథకం పెళ్ళి కానుక అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో 66 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు నిరు పేద మహిళలు తమ కూతుళ్ల పెళ్ళి చేసే క్రమంలో, ప్రభుత్వం ఇచ్చే కళ్యాణ లక్ష్మి చెక్కులు ఎంతగానో ఉపయోగపడు తున్నాయని చెప్పారు.. ఈ.కార్యక్రమంలో కాంగ్రెస్ రైతు కమిటీ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవింద్ నాయక్, నాయకులు ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యులు గౌస్, నరేందర్ గౌడ్, ఖాళీం , సంతోషరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన మైనంపల్లి..



**తూప్రాన్ మేజర్ న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా నూతనంగా స్మార్ట్ షాపింగ్ మాల్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరై చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, ముందుగా మనోహబాద్ మండల కేంద్రంలో బంగారం మా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు వీరితోపాటు జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి పూజలో పాల్గొన్నారు . అనంతరం తూప్రాన్ పట్టణానికి భారీ కాన్వయంతో వచ్చి షాపింగ్ మాల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఈ కార్యక్రమంలోమెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు ,

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**మద్దూర్/మేజర్ న్యూస్** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా మద్దూర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అదేవిధంగా మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో యువకులు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా తన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి మాట్లాడుతూ ఐలమ్మ నాడు కమ్యూనిస్టు పార్టీ అండతో ఎర్రజెండా భుజాన ఎత్తుకొని దున్నేవాడికి భూమి కావాలని వెట్టిచాకిరి పోవాలని దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటం సాగించారని అన్నారు. ఈ పోరాటం లో పాలకుర్తి రైతులు పండించిన ధాన్యాన్ని ఐలమ్మ పండించిన పంటను దోచుకు రమ్మని విస్నూర్ రామచంద్రారెడ్డి దొర తన మనుషులను పంపగా వారిని ఎదిరించి పోరాడి వారిపై ధైర్యంగా దాడి చేసిన గొప్ప ధైర్యశాలి ఐలమ్మ అని అన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజలు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు పిడిశెట్టి రాజు, సిపిఎం పార్టీ మండల నాయకులు పిట్టల నరేష్, ఇరుమల్ల రమేష్, అల్ల ఐలయ్య, కిష్టయ్య, పిడిశెట్టి సాయిలు, పిడిశెట్టి ప్రభాకర్, వల్లంపట్ల గ్రామస్తులు తుమ్మలపల్లి సాయిలు, వేల్పుల రమేష్, చింతల మల్లారెడ్డి, మల్లిగారి రవి, చింతల తిరుపతిరెడ్డి, గుండె గోని రామచంద్రం, వడగం లక్ష్మీనారాయణ, నారదాసు ఐలయ్య, యువకులు నల్లగొప్పుల రాజు లింగంపల్లి శ్రావణ్, మేడిచెల్మి రాజేష్, వేల్పుల పవన్, బాగిర్తి వేణు తదితరులు పాల్గొన్నారు.



## దూల్మిట్ట లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**మద్దూర్/దూల్మిట్ట మేజర్ న్యూస్** దూల్మిట్ట మండల కేంద్రంలో రజక సంఘం మండల అధ్యక్షుడు భావండ్లపల్లి కృష్ణయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగినటువంటి సాయుధ పోరాటంలో నిప్పు కనికల ఎగిసిపడి దొరలకు భూస్వాములకు ఎదురు నిలిచి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుందరగిరి భాస్కర్, నరహరి గౌడ్, శంకరయ్య, కనకయ్య, రాజు, అజయ్, ముంగి శ్రీనివాస్, గణేష్, రాజకుమార్, రజక సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మెన్ లింగమూర్తి
### - త్వరలో దుబ్బాకకు నూతన గ్రంథాలయం ఏర్పాటుకు హామి



**దుబ్బాక మేజర్ న్యూస్:** త్వరలో దుబ్బాకకు డిజిటల్ లైబ్రరీని తీసుకువస్తాననిజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ లింగమూర్తి హామీ ఇవ్వడం జరిగిందని లైబ్రేరియన్ రాజు కిసర స్వామి తెలిపారు.బుధవారం రోజున దుబ్బాక లైబ్రరీని సందర్శించిన సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు లైబ్రరీని వినియోగించుకొని భవిష్యత్తులో దుబ్బాక ప్రాంతానికి లైబ్రరీకి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు ఈ ప్రాంతం కోసం ఇక్కడ లైబ్రరీ కోసం నిరంతరం కీసర స్వామి ప్రయత్నం చేస్తున్నాడని వారితోపాటు లైబ్రేరియన్ రాజు కృషి కూడా చాలా ఉందని అన్నారు లైబ్రరీ విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా కూడా అందుబాటులో కిసరి స్వామి ఉంటాడని వారితో ఏ విషయం ఉన్న చెప్పాలన్నారు. అదే విధంగా దుబ్బాక లైబ్రరీ విద్యార్థులు లైబ్రరీ కోసం కృషిచేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. తప్పకుండా దుబ్బాక ప్రాంతానికి నూతన లైబ్రరీ నిర్మాణం దగ్గరుండి తీసుకు వస్తానని బరోసాను ఇచ్చారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రాజ్యలక్ష్మి కి అవార్డు



**మద్దూర్/మేజర్ న్యూస్....**మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మండలంలోని కూటిగల్ గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు తాళ్లపల్లి రాజ్యలక్ష్మి ఎంపిక కావడం జరిగింది. బుధవారం దూల్మిట్ట మండల కేంద్రంలోని విద్య వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి వీరాంజనేయులు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి హాజరై మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తమ సేవలు గుర్తించి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేసిన విద్యాశాఖ అధికారులకు తాను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న రాజ్యలక్ష్మిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

### - ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



**తూప్రాన్ మేజర్ న్యూస్** తూప్రాన్ పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, అనంతరం సాకలి ఐలమ్మ చేసిన పోరాటాల గురించి సేవలను చాకలి ఐలమ్మ స్ఫూర్తిని తీసుకొని ముందుకు వెళ్లాలని చేసిన సేవలను కొని ఆడారు ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు,

# నోని తోటను పరిశీలించిన వ్యవసాయ విద్యార్థులు




**మేజర్ న్యూస్, నంగునూరు:-** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ముంద్రాయి గ్రామంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి సాగు చేసిన నోని తోటను బుధవారం వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని సిరిసిల్ల బీజేఆర్ వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ డిగ్రీని చదువుతున్న విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా నోని పంట సాగు చేస్తున్న రైతు, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డితో మాట్లాడారు. నోని మొక్కలు మలేషియా కేంద్రంగా ఉన్న డీఎక్స్ఎన్ కంపెనీ ద్వారా రైతులకు అందిస్తున్నారని మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా ఒక సంవత్సరం వయస్సు గల నాణ్యమైన నోని మొక్కలను స్థానిక రైతుకి విద్యార్థుల సమక్షంలో అందజేశారు. అనంతరం మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులకు ఈ పంట గురించి వివరించారు. నోని పండు రసం మధుమేహ రోగులకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. ఈ మొక్కలకు నీటి అవసరం తక్కువగా ఉండటంతో పాటు పొడి ప్రాంతాల్లో కూడా సాగు చేయగలగడం విశేషమని తెలిపారు. రైతులకు ఇది ఆరోగ్యంతో పాటు ఆదాయానికి కూడా కొత్త దారులను తెరుస్తుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బీజేఆర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు దాక్షాయని, అర్చన, గాయత్రి, హుమా నజం, కాశిఫా సుమయ్యా, అలేఖ్యా రెడ్డి పాల్గొన్నారు. రైతులు కరుణాకర్ రెడ్డి రజినీకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆకారం గ్రామంలో నీటి శుద్ధికరణ పథకం ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగ మూర్తి..





**దుబ్బాక మేజర్ న్యూస్:** దుబ్బాక మండల పరిధిలోని ఆకారం గ్రామంలో గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన బాలవికాసము కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ లింగమూర్తి పాల్గొని మాట్లాడారు. బాల వికాసం లాభాలు అదే విధంగా గ్రామస్తులు సహకారంతో మరింత అభివృద్ధి పదంగా నడుచుకోవాలని అన్నారు. గ్రామాల్లో యువత మరింత అభివృద్ధి పదమూలో ఐక్యత గా ఉండి ముందుకు నడవాలని అదే విధంగా ఇలాంటి నీటి శుద్ధికారణ చేసినట్టువంటి వాటర్ తీసుకోవడం వలన పిల్లలా ఆరోగ్యపరంగా ఉంటారన్నారు. అదే విధంగా ఈ వాటర్ ప్లాంట్ కు ధాతగా గ్రామస్తురాలీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అనిల్ మల్లయ్య దుబ్బాక లైబ్రరీయన్ రాజ్ కీసరీ స్వామి పాల్గొన్నారు.

## ఇర్కోడు మహిళలను ఆదర్శంగా తీసుకుంటాం

### -గ్రామాన్ని సందర్శించిన ఉత్తరప్రదేశ్ కు చెందిన 30 మంది ప్రజా ప్రతినిధులు, అధికారులు





**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:** ఇర్కోడు గ్రామ మహిళల స్వీయ అభివృద్ధి భేష్ అని, వారిని తాము ఆదర్శంగా తీసుకుంటామని ఉత్తరప్రదేశ్ కు చెందిన 30 మంది ప్రజా ప్రతినిధులు, అధికారులు అన్నారు. ఇరుకోడు 2023- 24 సంవత్సరంలో ఉత్తమ ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీగా ఎంపికైన సందర్భంగా, పలు అంశాలపై అవగాహన కోసం బుధవారం మండలం పరిధిలోని ఇరుకోడు గ్రామాన్ని ఉత్తరప్రదేశ్ కు చెందిన 30 మంది ప్రజా ప్రతినిధులు, అధికారులు సీఆర్డీ సీఈవో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీలో మహిళా సహకార అంశాలపై మహిళా సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్, పచ్చళ్ల యూనిట్ ను, మహిళ సాధికారక కార్యక్రమాలను, గ్రామంలో మహిళలకు ఆరోగ్యపరంగా, ప్రసూతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలోని విద్యార్థుల శిక్షణ, విద్యార్థుల యూనిఫాంల తయారీ వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.మురళీధర శర్మ, డీఎల్ పి ఓ మల్లికార్జున్ రెడ్డి, ఎంపీ ఓ విష్ణువర్ధన్, ఏపీవో కిషన్ , ఏపీఎం ధర్మసాగర్, సెక్రటరీ జీవన్ రెడ్డి, మహమ్మద్ గౌస్, బోయిని యాదగిరి, రాజ్ కుమార్ గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ మధుసూదన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ రాజేశ్వర స్వామి హుండీ ఆదాయం లక్ష 70 వేలు



**సిద్ధిపేటరూరల్,మేజర్ న్యూస్:** నారాయణరావుపేట మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు బుగ్గ రాజేశ్వర స్వామి హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు. మహాశివరాత్రి నుండి శ్రావణమాసం వరకు వచ్చిన ఆదాయం లక్ష 70 వేలు రూపాయలు వచ్చిందని, వచ్చిన ఆదాయం అధికారులు అలయ కమిటీ సభ్యులు సమక్షంలో లెక్కింపు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బాగన్న కరుణాకర్ ,ఈవో శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం మొత్తం ఆదాయం 1,70, 293 రూపాయలు వచ్చిందని తెలిపారు. వచ్చిన ఆదాయం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు . భక్తులు దేవుడిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవాలని అన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్ని వసతులతో కూడిన సదుపాయాలు కల్పించామని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి , ఎమ్మార్వో, కానిస్టేబుల్ రాకేష్, మురళి ,డైరెక్టర్లు బిట్ల శ్రీనివాస్, ఉప్పలయ్య ,సంతోష్ ,మహిపాల్ రెడ్డి, దేవరాజు, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి కాపర్ వైర్ చోరీ



**మద్దూర్/మేజర్ న్యూస్** ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి అందులోని కాపర్ వైర్ దొంగిలించిన సంఘటన మద్దూరు మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వారాల శ్రీను అనే రైతు యొక్క వ్యవసాయ భావి వద్ద గల 16 కె.వి సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను గుర్తు తెలియని దుండగులు పగలగొట్టి అందులోని కాపర్ వైర్ ను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఈ విషయంపై విద్యుత్ అధికారులు మద్దూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గత కొన్ని రోజులుగా మండలంలోని పలు గ్రామాలలో ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడుతూ ఉండడంతో రైతులు భయాందోళనలకు గురవుతున్నారు.వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగలను పట్టుకుని చట్టరీత్యా చర్యలు తీసుకొని దొంగతనాలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

# రోజుని టీతో మొదలు పెట్టడం అలవాటా..



చాలా మందికి రోజుని టీ తాగడంతోనే మొదలు పెట్టడం అలవాటు. మంచం మీదనే బెడ్ టీ తాగి తమ పనులు మొదలు పెడతారు. అయితే ఇలా ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల ఆరోగ్యానికి హానికరం అని మీకు తెలుసా? ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల కడుపులో ఆమ్లత్వం పెరుగుతుందని, దీనివల్ల గుండెల్లో మంట, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయని అనేక అధ్యయనాలు నిరూపించాయి.అంతేకాదు ఈ అలవాటు శరీరంలోని ముఖ్యమైన పోషకాలను గ్రహించడాన్ని కూడా అడ్డుకుంటుంది. ఇది అనేక ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. టీలో ఉండే కెఫిన్ ప్రభావం నేరుగా రక్తంలోకి వెళ్లి అలసట, ఒత్తిడి, చిరాకును పెంచుతుంది. అందుకనే శరీరంపై ప్రతికూల ప్రభావం చూపకుండా ఉండటానికి టీ తాగే ముందు తేలికపాటి అల్పాహారం తీసుకోవాలని వైద్యులు, ఆరోగ్య నిపుణులు నిరంతరం హెచ్చరిస్తున్నారు. ఖాళీ కడుపుతో టీ తాగడం మంచిది కాదు.

ఉదయం ఖాళీ కడుపుతో ఏమి తిన్నా, తాగినా అది ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని పోషకాహార నిపుణులు అంటున్నారు., అందుకే ప్రజలు మొదట నిమ్మరసం, ఉసిరి రసం వంటి పోషకాలను తీసుకుంటారు. అయితే చాలా మంది ఖాళీ కడుపుతో టీ తాగుతారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. టీలో ఉండే కెఫిన్, టానిన్ వంటి అంశాలు కడుపులో ఆమ్లాన్ని పెంచుతాయి. దీని కారణంగా రోజంతా కడుపులో బరువు లేదా గ్యాస్ సమస్య కలగవచ్చు. కడుపు ఖాళీగా ఉన్నప్పుడు టీ నేరుగా కడుపు లోపలికి వెళ్లి కడుపులోని పొరను ప్రభావితం చేస్తుంది. ఇది చికాకు, గ్యాస్, అల్సర్ వంటి సమస్యలను కలిగిస్తుంది.

కడుపు పూత ప్రమాదం

ఎవరైనా ఖాళీ కడుపుతో టీ తాగితే టీలో ఉండే టానిన్, కెఫిన్ కడుపులోని ఆమ్లాన్ని పెంచుతాయి. సాధారణంగా కడుపులో కొద్ది మొత్తంలో ఆమ్లం ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. అయితే ఖాళీ కడుపుతో ఆమ్లం ఎక్కువ మొత్తంలో చేరుకోవడం ప్రారంభమవుతుంది. ఇది కడుపు లోపలి పొరలో చికాకు కలిగిస్తుంది. ఇది చాలా కాలం పాటు జరిగితే కడుపు గోడ బలహీనపడి అల్సర్ వంటి వ్యాధులకు కారణమవుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో టీ తాగే అలవాటు ఉన్నవారికి అసిడిటీ, గ్యాస్ట్రిటిస్ వంటి సమస్యలు ఎక్కువగా ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. అందుకనే కడుపులో ఏర్పడే ఆమ్ల ప్రభావం తగ్గడానికి టీ తాగే ముందు తేలికపాటి అల్పాహారం తీసుకోవాలని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు.

జీర్ణ ప్రక్రియలో సమస్య ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల జీర్ణవ్యవస్థపై కూడా చెడు ప్రభావం చూపుతుంది. కడుపు ఖాళీగా ఉన్నప్పుడు టీలో ఉండే కెఫిన్ నేరుగా కడుపు గోడ ద్వారా గ్రహించబడుతుంది. తక్షణ ప్రభావాన్ని చూపుతుంది. ఇది కడుపు తిమ్మిరి, మంట వంటి సమస్యలను కలిగిస్తుంది. ఇది ఆహారాన్ని జీర్ణం చేసే గ్రంథుల సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల జీర్ణ రసాల సమతుల్యత దెబ్బతింటుందని పరిశోధనలు చెబుతున్నాయి. ఫలితంగా ఆహారం జీర్ణం కావడానికి సమయం పడుతుంది. పోషకాలు సరిగ్గా గ్రహించబడవు. ఎముకల ఆరోగ్యంపై ప్రభావం టీ ఎక్కువగా తాగితే.. టీలో ఉండే కెఫిన్ వలన శరీరంలో కాల్షియం లోపం ఏర్పడుతుందని కొన్ని పరిశోధనలు కనుగొన్నాయి. ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల ఈ ప్రభావం మరింత పెరుగుతుంది. ఎందుకంటే టీ శరీరంలో నేరుగా శోషించబడుతుంది. ఎముకలలో కాల్షియం శోషణను ప్రభావితం చేస్తుంది. ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల శరీరంలో అవసరమైన పోషకాలు లోపిస్తాయి. ఇది ఎముకలను బలహీనపరుస్తుంది. ఈ సమస్య ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ఎందుకంటే మహిళలకు ఎక్కువ కాల్షియం అవసరం. కాల్షియం లోపం వల్ల ఎముకల నొప్పి, కీళ్ల దృఢత్వం, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు వస్తాయి.

# అకస్మాత్తుగా తలతిరుగుతుంటే ఆ వ్యాధులు వెంటాడుతున్నట్లే..



చాలా మందికి అకస్మాత్తుగా తలతిరుగుడు సమస్య ఉంటుంది. లేచి నిలబడిన సమయంలో.. నడుస్తున్నప్పుడు లేదా మీరు అకస్మాత్తుగా తల తిప్పినప్పుడు ఈ సమస్య అనిపించవచ్చు.. తల తిరుగుతున్నట్లుగా లేదా సమతుల్యత కోల్పోవడం లాగా అనిపిస్తుంది. అలసట, నిర్జలీకరణం, తక్కువ రక్తపోటు, రక్తహీనత లేదా చెవి లోపలి సమస్యలు వంటి అనేక కారణాలు దీనికి ఉండవచ్చు. కొన్నిసార్లు నిద్ర లేకపోవడం ఒత్తిడి కూడా తలతిరుగుడుకు కారణమవుతాయి. సాధారణంగా ఈ పరిస్థితి కొద్దిసేపు ఉంటుంది. విశ్రాంతి తర్వాత నయమవుతుంది. కానీ ఇది పదేపదే జరిగితే లేదా ఎక్కువ కాలం కొనసాగితే, దానిని విస్మరించకూడదు. కొన్నిసార్లు ఈ లక్షణం తీవ్రమైన వ్యాధికి సంకేతం కావచ్చు. తలతిరగడంతో పాటు, శరీరంలో ఆకస్మిక బలహీనత, దృష్టి మసకబారడం, చెవుల్లో రింగింగ్ శబ్దం, వాంతులు లేదా వికారం వంటి అనేక ఇతర లక్షణాలు కూడా కనిపిస్తాయి. కొంతమంది నడుస్తున్నప్పుడు సమతుల్యతను కోల్పోతారు.. అంతేకాకుండా.. మళ్లీ మళ్లీ పడిపోతామని భయపడతారు. తలతిరగడం ఛాతీ నొప్పి, శ్వాస ఆడకపోవడం, చేతులు, కాళ్ళు తిమ్మిరి లేదా మాట్లాడటంలో ఇబ్బంది వంటి లక్షణాలతో ఉంటే, పరిస్థితి తీవ్రంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని సంప్రదించడం అవసరం. ఈ లక్షణాలు ఏ వ్యాధులను సూచిస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం..

ఏ వ్యాధుల్లో అకస్మాత్తుగా తలతిరుగుతుంది..?

మాక్స్ సాకేత్‌లోని న్యూరాలజీ విభాగం యూనిట్ హెడ్ డాక్టర్ దల్జీత్ సింగ్ వివరిస్తూ.. ఆకస్మిక తలతిరుగుడు అనేక వ్యాధుల లక్షణం కావచ్చు. అత్యంత సాధారణ కారణం తక్కువ రక్తపోటు నిర్జలీకరణం.. దీనిలో శరీరంలో నీరు ఉప్పు లేకపోవడం ఉంటుంది. రక్తం లేకపోవడం (రక్తహీనత) కూడా తలతిరుగుదలకు ప్రధాన కారణం.. ఎందుకంటే ఇందులో సరైన మొత్తంలో ఆక్సిజన్ మెదడుకు చేరదు. దీనితో పాటు, తలతిరుగుడుకు అత్యంత సాధారణ కారణం లోపలి చెవి సమస్య.. అంటే వెర్టిగో.. దీనిలో చెవి సమతుల్యత చెదిరిపోతుంది.

తీవ్రమైన వ్యాధుల గురించి మాట్లాడుకుంటే.. మెదడు స్ట్రోక్, గుండె జబ్బులు చక్కెర స్థాయి అకస్మాత్తుగా పడిపోవడం కూడా తలతిరుగుడుకు కారణం కావచ్చు. కొన్నిసార్లు పార్కిన్సన్స్ లేదా మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి నాడీ సంబంధిత వ్యాధులలో కూడా తలతిరుగుడు కొనసాగుతుంది. వృద్ధులలో, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. అందువల్ల, తలతిరుగుడు తరచుగా సంభవిస్తే, ఎక్కువ కాలం పాటు ఉంటే లేదా ఇతర తీవ్రమైన లక్షణాలతో పాటు ఉంటే, దానిని తేలికగా తీసుకోకండి.. వెంటనే తనిఖీ చేసుకోండి.

మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవాలి..

తగినంత నీరు త్రాగండి శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచండి.ఐరన్ విటమిన్లు కలిగిన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.అకస్మాత్తుగా నిలబడటం మానుకోండి. నెమ్మదిగా లేవండి.ఒత్తిడిని తగ్గించడానికి తగినంత నిద్ర పొందండి ధ్యానం చేయండి.చెవులు కళ్ళకు సంబంధించిన ఏదైనా సమస్యను మీరు గమనించినట్లయితే.. వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందండి.. పరీక్షలు చేయించుకోండి..

# ఆన్‌లైన్ షాపింగ్‌లో క్రెడిట్ కార్డు వాడుతున్నారా?





## - అయితే ఇవి తప్పక తెలుసుకోండి!

మీ ఖాతాపై నిఘా ఉంచండి. అలాగే క్రమమైన వ్యవధిలో దాన్ని తనిఖీ చేస్తూ ఉండండి. దీంతో ఏదైనా అక్రమ లావాదేవీలు జరిగితే దానికి సంబంధించిన సమాచారం తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోగలుగుతారు. ఖాతాకు సంబంధించిన ఏదైనా అనుమానాస్పద..ప్రస్తుతం సైబర్ నేరాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ప్రతిరోజూ ఒకరిని డిజిటల్‌గా అరెస్టు చేసి, ఒకరి వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం, ఖాతాల డబ్బు విత్‌డ్రా చేయడం వంటి కేసులు ప్రతిరోజూ వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం. ఒక చిన్న పొరపాటు మీకు చాలా నష్టాన్ని కలిగిస్తుంది. మీరు కష్టపడి సంపాదించిన డబ్బు సైబర్ నేరస్థులకు చేరుతుంది. ఈ రోజు మనం క్రెడిట్ కార్డ్‌తో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేటప్పుడు చాలా విషయాలు తెలుసుకోవాలి.

నమ్మకమైన సైట్ల నుండి మాత్రమే షాపింగ్ చేయండి: ఎల్లప్పుడూ విశ్వసనీయ సైట్ల నుండి మాత్రమే షాపింగ్ చేయాలని గుర్తించుకోండి. ఈరోజుల్లో సైబర్ మోసగాళ్లు కూడా ఇలాంటి పేర్లతో ఉన్న సైట్ల ద్వారా ప్రజలను మభ్యపెడుతున్నారు. అటువంటి పరిస్థితిలో మీరు నిజమైన వెబ్‌సైట్ నుండి షాపింగ్ చేస్తున్నారని ఎల్లప్పుడూ నిర్ధారించుకోండి.మీరు మొదటిసారిగా వెబ్‌సైట్ నుండి షాపింగ్ చేస్తుంటే, ఖచ్చితంగా దాని గురించి పరిశోధన చేయండి. ఇంటర్నెట్‌కి వెళ్లి దాని రివ్యూలను చదవండి. ఏదైనా వెబ్‌సైట్ చాలా ప్రతికూల సమీక్షలను పొందినట్లయితే, దాని నుండి షాపింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం ద్వారా మీరు సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా కాపాడుకుంటారు.అనేక ఆన్‌లైన్ రిటైలర్లు రెండు-కారకాల ప్రమాణీకరణను అందిస్తారు. ఇది చాలా ముఖ్యమైనది. పాస్‌వర్డ్ కాకుండా, మీ ఖాతాను సురక్షితంగా ఉంచుకోవడానికి మీరు మరొక మార్గాన్ని పొందుతారు. అటువంటి పరిస్థితిలో మీ పాస్‌వర్డ్ ఎవరికైనా తెలిసినప్పటికీ, సందేశం లేదా మెయిల్‌లో వచ్చిన ధృవీకరణ కోడ్ లేకుండా వారు మీ ఖాతాను యాక్సెస్ చేయలేరు. వర్చువల్ లేదా డిస్పోజబుల్ క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగించండి: అనేక ఆర్థిక సంస్థలు వర్చువల్ లేదా పునర్వినియోగపరచలేని క్రెడిట్ కార్డులను అందిస్తాయి. ఇవి మీ క్రెడిట్ కార్డ్ ఖాతాకు లింక్ చేయబడిన తాత్కాలిక కార్డ్ నంబర్‌లు, అయితే లావాదేవీ తర్వాత గడువు ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో ఏ మోసగాడు మీ నిజమైన ఖాతాను యాక్సెస్ చేయలేరు.మీ ఖాతాపై నిఘా ఉంచండి: మీ ఖాతాపై నిఘా ఉంచండి. అలాగే క్రమమైన వ్యవధిలో దాన్ని తనిఖీ చేస్తూ ఉండండి. దీంతో ఏదైనా అక్రమ లావాదేవీలు జరిగితే దానికి సంబంధించిన సమాచారం తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోగలుగుతారు. ఖాతాకు సంబంధించిన ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాల గురించి వెంటనే బ్యాంక్‌కి తెలియజేయండి.

# ఇక కొనడం కష్టమే..

## - ఆల్ టైం హైకి బంగారం, వెండి ధరలు..



బంగారం ధర పరుగులు పెడుతోంది.. పసిడి గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరింది. బంగారంతోపాటు వెండి ధర కూడా భగ్గుమంటోంది. బంగారం ధర నాన్‌స్టాప్‌గా.. పెరిగి లక్షా 10 వేల మార్క్ దాటింది. అటు వెండి కూడా బంగారం బాటలోనే పయనిస్తోంది.. మంగళవారం (సెప్టెంబర్ 9, 2025) బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై ఏకంగా రూ.1,360 పెరిగి.. 1,10,290కి చేరింది. 22 క్యారెట్ల పసిడిపై రూ.1250 మేర ధర పెరిగి.. రూ.1,01,100 కి పెరిగింది. అటు వెండి కూడా కిలో పై రూ.3వేలు పెరిగి.. రూ.1,30,000కి చేరింది.. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

ప్రధాన నగరాల్లో బంగారం ధరలు..

హైదరాబాద్‌లో 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,290 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.1,01,100 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,40,000 గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,10,290 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.1,01,100 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,40,000 గా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగార ధర 1,10,440, 22 క్యారెట్ల ధర రూ.1,01,25 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,30,000లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగార ధర 1,10,290, 22 క్యారెట్ల ధర రూ.1,01,100 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,30,000లుగా ఉంది.

చెన్నైలో 24క్యారెట్ల బంగారం ధర రూ.1,10,730 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,01,500 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,40,000 గా ఉంది.ట్రంప్ సుంకాల సీజన్ మొదలైనప్పటి నుంచి బంగారం- టాప్‌గేర్‌లో పరుగులు పెడుతోంది. గత రెండునెలల్లో పసిడి స్పీడుకు పగ్గాలు పడటం లేదు. రోజురోజుకీ ధర పెరుగుతుందేగానీ, డౌన్‌ట్రెండ్ మాత్రం కనిపించడం లేదని ముమ్ముందు మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.